

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఎమ్మెల్యే పల్లాకు బీఆర్ఎస్ శ్రేణుల స్వాగతం

జనగామ, జూన్ 24 (నమస్తే తెలంగాణ) : విదేశీ పర్యటన పూర్తి చేసుకొని సోమవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి-నీలిమ దంపతులకు నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, ఇర్రి రమణారెడ్డి, చంద్రారెడ్డి, ఉల్లెంగుల సందీప్, రావెల రవి, తిప్పారపు విజయ్, మున్సిపల్ కౌన్సిలర్ దయాకర్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా తదితరులు ఉన్నారు.

బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ శ్రేణులు..

బచ్చన్నపేట : : విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం హైదరాబాద్‌కు వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బీఆర్ఎస్ మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయం వెళ్లి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రైతబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ వేముల స్వప్నసాగర్‌గౌడ్, నాయకులు మాజీ సర్పంచ్‌లు ముశిని సునీతారాజుగౌడ్, నరెడ్ల బాల్‌రెడ్డి, బాలచందర్, హరిప్రసాద్, వంగపల్లి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు స్వాగతం పలుకుతున్న బచ్చన్నపేట మండల నాయకులు

వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలి : బీఆర్ఎస్

బచ్చన్నపేట, జూన్ 24 : మండలంలోని అన్ని గ్రామాల రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించారని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరూ తీసుకున్న పంట రుణాలతోపాటు, బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రూ.2 లక్షలలోపు రుణాలను ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నేతలు నెరవేర్చాలన్నారు. రైతుభరోసా పథకంలో ఇస్తానన్న మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో వెంటనే జమ చేయాలన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

దేవరుప్పుల, జూన్ 24: పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవని, ఆరోగ్యంగా ఉండొచ్చని రాష్ట్రీయ బాల స్వస్థ్య వైద్యాధికారి డాక్టర్ బీ రజనీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరోగ్య విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషక విలువతతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలుంటే వెంటనే మెడికల్ ఆఫీసర్‌ను సంప్రదించి సూచనలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి రవితేజ, సీహెచ్‌వో వెంకటస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ సంపూర్ణ, ఫార్మసిస్ట్ మహేశ్, ఏఎన్ఎంలు ప్రభావతి, శైలజ, ఆశ కార్యకర్త పుష్ప పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★నవ్యశ్రీ మహిళా వెల్ఫేర్ సొసైటీ వరంగల్ CBOలో పని చేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్స్ కావలెను. NGO's లో CBOలలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Qly: Commerce & Tally Accounting Package. సంప్ర: 9059149058, 9959209627.
NTW-00

లీజు / కిరాయి

★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర ॥ 9502879612.
KMM_11687

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

కలెక్టర్‌ను కలిసిన న్యాక్ ఏడీ

జనగామ చౌరస్తా, జూన్ 24 : నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఏడీ పీ అశోక్ సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు, భవన నిర్మాణరంగ కార్మికులకు న్యాక్ కింద కన్‌స్ట్రక్షన్ రిసోర్సెస్, టెక్నాలజీస్, మెథడాలజీస్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కోసం జిల్లాలో ప్రత్యేక భవనం కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీ నిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వెల్లడించారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

తరిగొప్పుల, జూన్ 24 : మండలంలోని అక్కరాజుపల్లికి చెందిన చింతల గాలమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతురాలి కుటుంబ సభ్యులను యూనిక్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచినీళ్ల రాకేశ్ సోమవారం పరామర్శించారు. 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు మిల్లపురం కర్ణాకర్, బండ మధు, తాటి రజనీకాంత్, పుర మని రాజు, కుమ్మరి రవికుమార్ పాల్గొన్నారు.

వెలగని విద్యుత్ దీపాలు..

- అంధకారంలో గ్రామాలు, తండాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

దద్దేపల్లి గ్రామంలో వీధి దీపాలు వెలుగక చీకటిమయమైన ప్రధాన రహదారి

పాలకుర్తి రూరల్, జూన్ 24: సుమారు మూడు నెలలుగా గ్రామాలు, తండాలు అంధకారంలో మగ్గుతున్నాయి. రాత్రి అయిందంటే కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. అసలే వాన కాలం.. ఆపై గ్రామాల్లో అంధకారం.. విద్యుత్ దీపాలు వెలుగకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో అంధకారం నెలకొంది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్ ఫాలనలో గ్రామాల్లో విద్యుత్ వెలుగులు నింపాలనే లక్ష్యంతో కేంద్రంతో కలిసి రెడ్‌కో సంస్థ అండ్ రిషిక ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఆగస్టు 2022లో కాంట్రాక్ట్ అప్పగించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో దీనిని పట్టించుకోకపోవడంతో జిల్లాలోని అన్ని గ్రామాలు, తండాల్లో వీధి లైట్లు వెలగకపోవడంతో అంధకారం నెలకొంది. గత మూడు, నెలలుగా ఇదే పరిస్థితి ఉంది. జిల్లాలో సుమారు లక్ష వీధిలైట్లు వెలగడం లేదని అధికారులు చెబుతున్నారు. సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వీధి లైట్లు ఎందుకు వెలగడం లేదని సంస్థ నిర్వాహకులను ప్రశ్నిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని సమాధానమిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సు మారు కోటి యాభై లక్షల నిధులు పెం డింగ్‌లో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని సంస్థ నిర్వాహకులు ఒకరు తెలిపారు. రెడ్ కో సంస్థలో మండలానికి ఎలక్ట్రీయన్లతో పాటు జిల్లాకు ఐదుగురు ఎస్ఈలు, ఏడుగురు వర్కర్స్, ముగ్గురు సూపర్‌వైజర్లు పని చేస్తున్నారు. కనీసం రిపేర్, మెయింటెనెన్స్ నిధులను కూడా ప్రభుత్వం మంజూరు చేయడం లేదని సంస్థ నిర్వాహకులు వాపోతున్నారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీల కార్యదర్శులను ఉతాధికారులు పట్టించుకోకపోవడంతో చీకటి అలుముకుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఓ ఉన్నతాధికారి వాపోవడం గమనార్హం. కలెక్టర్, డీపీవోలకు ఫిర్యాదు చేసినా పరిష్కారం కావడంలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే స్పందించి గ్రామాల్లో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రాత్రయితే చాలు వీధుల్లో చీకటి...

స్తంభాలకు లైట్లు లేకపోవడంతో రాత్రయితే చాలు చీకటే ఉంటుంది. మూడు, నాలుగు నెలల నుంచి లైట్లు వెలగడం లేదు. మావి అసలే తండాలు మమ్ముల్ని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. పంచాయతీ కార్యదర్శి, అధికారులకు చెప్పినా లాభం లేదు. అధికారులు ఏమో మా చేతిలో ఏమి లేదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్తంభాలకు లైట్లు వేయించాలి. ప్రజల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.

-గుగులోత్ నర్సింహ, టీఎస్‌కే తండా

ఎవరూ పట్టించుకోవడం లేదు..

స్తంభాలకు లైట్లు వెలగం లేదని నాలుగు నెలలుగా ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు. మా గ్రామంలో విద్యుత్ లైట్లు వెలగడం లేదు. లైట్లు వెలగడం లేదని కాంట్రాక్టర్‌కు చెబితే మాకు బిల్లులు రావడం లేదని చెప్పాడు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే వారు పట్టించుకోవడం లేదు. చేసేదేమి లేక చివరికి ఊకున్నా. మండలంలోని ఏ గ్రామంలో లైట్లు వెలగడం లేదు. దీంతో అందరూ ఇబ్బంది పడుతున్నారు.

– కున్‌సోతు రమేశ్, ముత్తారం కారోబార్

రాష్ట్ర వ్యాప్తంగా లైట్లు వెలగడం లేదు

గ్రామాల్లో లైట్లు వెలగకపోవడం కేవలం పాలకుర్తి సమస్య కాదు. రాష్ట్ర సమస్య. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో లైట్లు వెలగడం లేదు. గ్రామాల్లో లైట్లు వెలగడం లేదని కలెక్టర్, డీపీవోకు కూడా చెప్పాం. కాంట్రాక్టర్‌ను అడిగితే బిల్లులు రావడం లేదని చెబుతున్నారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదు. మా చేతిలో ఏమి లేదు. మాకు చెప్పితే ఏం లాభం. ఉన్నతాధికారులే చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలి.

– పుష్పలత, పాలకుర్తి ఎంపీవో

విద్యార్థులకు నోటుబుక్స్ ఇస్తున్న మాచర్ల గణేశ్

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 24 : మండలంలోని తానేధార్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ సోమవారం నోట్‌బుక్స్, స్టేషనరీ అందించారు. గణేశ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని కోరారు. ఉన్నత చదువులు చదివితేనే జీవితంలో స్థిరపడడమే కాకుండా పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొమురెల్లి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కంసాని రాజిరెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గుండె రంజిత్, విద్యాకమిటీ చైర్మన్ మాచర్ల ప్రియాంకా రంజిత్, పురుషోత్తం, మాచర్ల కుమారస్వామి, శ్రీకాంత్, మాచర్ల ప్రవీణ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిటీ ప్లాంటేషన్‌కు గుంతల ఏర్పాటు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 24 : మండల కేంద్రంలోని నర్సరీ వద్ద కమ్యూనిటీ ప్లాంటేషన్‌కు గుంతలు తీయించామని, వర్షాలు కురవగా మొక్కలు నాటుతామని స్టేషన్‌ఘన్‌పూర్ పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యం తెలిపారు. సోమవారం నర్సరీ ప్రభుత్వ భూమిలో వెయ్యి మొక్కలు నాటేందుకు గుంతలు తీయించారు. నర్సరీలో కానుగ, నేరేడు, చీమ, తంగేడు మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వర్షాలు కురవగానే అందరికీ మొక్కలు అందజేస్తామని వివరించారు. ఇంటింటా మొక్కలు నాటాలని ఆయన కోరారు.

నేడు చాగల్లులో 'రైతునేస్తం'

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 24 : మండలంలోని చాగల్లు రైతువేదికలో రైతునేస్తంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయం విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులతో నేరుగా మాట్లాడుతారని తెలిపారు. విత్తన ఎంపికలో అవగాహన, ప్రస్తుత వానకాలంలో పంటల సాగుకు సూచనలతోపాలు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

హెచ్ఎంను బదిలీ చేయాలని గ్రామస్తుల నిరసన

హెచ్ఎంను విధులకు రాకుండా అడ్డుకుంటున్న గ్రామస్తులు

రఘునాథపల్లి, జూన్ 24 : సైకో హెచ్ఎం మాకొద్దంటూ గ్రామస్తులు ఆందోళన నిర్వహించిన ఘటన సోమవారం మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెలుగు చూసింది. ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న నర్సింహులును వెంటనే బదిలీ చేయాలని స్థానికులు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జనగామ పట్టణం ధర్మకంచలోని ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వర్తించిన నర్సింహులు ఇటీవల కోమల్ల ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు సైకోలా వ్యవహరిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన హెచ్ఎం నర్సింహులును గ్రామస్తులు అడ్డుకున్నారు. మీరు పాఠశాలకు రావొద్దు.. ఇక్కడ పాఠాలు చెప్పొం దంటూ నిరసన తెలిపారు. దీనిపై విద్యాశాఖ అధికారులు పరిశీలించి హెచ్ఎం నర్సింహులను బదిలీ చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బండి యాదగిరి గౌడ్, వల్లాల అశోక్, తాళ్లపల్లి చంద్రయ్య, బొల్లపల్లి మధుసూదన్ ,సుల్తాన్ నరసింహారెడ్డి, నాయకులు తాటికొండ వెంకటేశ్‌యాదవ్, మేకలమురళి, బంధ కుమారస్వామి, కన్నారపు రాములు, మేకల అజయ్, బొల్లపల్లి ఎర్ర కుమారస్వామి, బొల్లపల్లి వెంకట స్వామి, పెంట సుమన్, , నీల సంపత్, సాంబరాజు, రాజకుమార్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక కావాలి

తిమ్మంపేటలో మాట్లాడుతున్న ఎంపీడీవో సుమన్

జఫర్‌గఢ్, జూన్ 24 : క్రీడా పాఠశాలల ఎంపికకు మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ఎంపిక కావాలని ఎంపీడీవో సుమన్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం క్రీడా పాఠశాలకు విద్యార్థుల ఎంపిక పోటీలను నిర్వహించారు. హెచ్ఎం షారూన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో సుమన్, ప్రత్యేక అతిథిగా నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్ హాజరయ్యారు. సుమన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా పోటీల్లో మండల స్థాయిలో పాల్గొని ప్రతిభ చూపడం అభినందనీయమన్నారు. వీరంతా క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి జిల్లా స్థాయికి ఎంపిక కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కొండా రవి, ఎం.యాదగిరి, సుమలత, గట్టు మనోహర్ పాల్గొన్నారు.

కేజీబీవీని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

చిల్పూరు, జూన్ 24 : మండలంలోని రాజవరం కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్‌కుమార్ సందర్శించారు. విద్యార్థినులతో ఆయన మాట్లాడి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం మల్కాపూర్ పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సుధీర్‌కుమార్ మాట్లాడుతూ సీజనల్ వాధ్యుల పట్ల గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు అవగాహన కల్పించాలని కోరారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ కుషాలి, రాజవరం కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్‌వో సోని, డాక్టర్ అజయ్, సూపర్‌వైజర్స్ మంజులారాణి, విజయ, ఏఎన్ఎంలు సంతోష, సుశీల, సిబ్బంది పాల్గొన్నారు.

'జిల్లా కేంద్రంలో ఉపాధి హామీ అమలు చేయాలి'

జనగామ చౌరస్తా, జూన్ 24 : జనగామ పట్టణంలోనూ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలో మొత్తం 30 వార్డులుండగా, ఇక్కడి నుంచి సుమారు 25 వేల మంది గ్రామీణ ప్రాంతాల్లో దొరికే వ్యవసాయ కూలీ పనుల కోసం ప్రతిరోజు ఆటోలు, బస్సుల్లో వెళ్తారని తెలిపారు. పట్టణంలో చిన్న తరహా పరిశ్రమ కూడా లేనందున, ప్రజలకు ఉపాధి కరువై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, లింగం, వెంకట మల్లయ్య, కల్యాణి, గౌసియా, రజిత, సౌందర్య, శశిరేఖ, రమాదేవి, నాగమణి, కస్తూరి పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జూన్ 24 : ప్రజల సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి 'ప్రజావాణి' నిర్వహించారు. ఈ సందర్భంగా 71 మంది నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్లకు చెందిన అన్నెబోయిన మహేందర్ తన తండ్రి చిన్న మల్లయ్యకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన 1-20 గుంటల అసైన్డ్ భూమిలో కొందరు అక్రమంగా గుడిసెలు వేశారని, తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 674లోని వక్ఫ్‌బోర్డు భూమి 5.4 ఎకరాల స్థలానికి హద్దులు నిర్ణయించడంతో పాటు మండలానికి పర్మినెంట్ సర్వేయర్‌ను నియమించాలని బీజేపీ, సీపీఐ నాయకులు తోట రమేశ్, రహీమ్ బేగ్, సముద్రాల రాజు, జీడీ ఆశీర్వాదం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన బైరగోని కళావతి తమ ఇంటి ఒరిజినల్ దస్తావేజులను గ్రామ పంచాయతీ కార్యదర్శి తీసుకొనివెళ్లి తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు అర్జీ సమర్పించారు. యశ్వంతాపూర్‌కు చెందిన బొట్ల యాదయ్య వ్యవసాయ భూమిలోకి అక్రమంగా ఓ వ్యక్తి ప్రవేశించి భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేశాడని, అతడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదు చేశాడు. చిల్పూరు మండలం మల్కాపూర్‌కు చెందిన సరోజన నాలుగు నెలల నుంచి తనకు వితంతు పింఛన్ రావడంలేదని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. రఘునాథపల్లి మండలం కంచనపల్లికి చెందిన గుత్తి శ్రీనివాస్ తాను సాగు చేసుకుంటున్న 26 గుంటల వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించి రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలు చేయాలని అర్జీ అందజేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ఏరియాకు చెందిన భూక్యా విజయ, గుగులోత్ జ్యోతి కిరాణం అండ్ జనరల్ స్టోర్ ఏర్పాటు చేసేందుకు గిరిజన కార్పొరేషన్ నుంచి సబ్సిడీ రుణం విడుదల చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషాకు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్ర విచారణ జరపాలన్నారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న గత ప్రజావాణి దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. తమ పరిధిలో ఉన్న భూ సమస్యలపై వెంటనే విచారణ జరిపి పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు.

అధికారులు సమయపాలన పాటించాలి

అధికారులు సమయపాలన పాటించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో 'ప్రజావాణి' ముగిసిన అనంతరం వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ) సుహాసిని, డీఈవో కే రాము, సివిల్ సప్లై అధికారి రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ కేఆర్ లత, మత్స్యశాఖ అధికారి నాగులు, ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి దయానందరాణి, బీసీ అభివృద్ధిశాఖ అధికారి బీ రవీందర్, లేబర్ అధికారి ఆర్ కుమారస్వామి, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఏకే మన్సూరీ పాల్గొన్నారు.

5కే రన్‌లో పాల్గొన్న సీఐ రఘుపతిరెడ్డి, యువకులు

వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సీఐ

జనగామ రూరల్, జూన్24 : ప్రతి ఒక్కరూ ఉదయం నిద్ర నుంచి లేవగానే వ్యాయాయంతో పాటు రన్నింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటారని జనగామ టౌన్ సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం పెంబర్తి నుంచి సిద్దెంకి శివారు వరకు చేపట్టిన 5కే రన్‌ను స్థానిక యువకులతో కలిసి ఆయన ప్రారంభించి పరుగెత్తారు. అనంతరం సీఐ మాట్లాడుతూ నేటి సమాజంలో పలు అనారోగ్య సమస్యలు నెలకొంటున్నందున ముందు జాగ్రత్తగా వ్యాయామం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సృజన్, తిరుపతి, స్థానికులు ఎండీ రజాక్, అంబాల రఘునాథ గౌడ్ పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల వెల్లడి

జనగామ చౌరస్తా, జూన్ 24 : ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ జనరల్, వొకేషనల్ విభాగం సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. జిల్లాలోని 7 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 5 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, 8 మోడల్ జూనియర్ కళాశాలలు, 2 మైనార్టీ రెసిడెన్షియల్స్, 6 బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్, 7 కేజీబీవీలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, 14 ప్రైవేట్ జూనియర్ కళాశాలలతో మొత్తంగా 51 జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ఫలితాలు సాధించారు. ఫస్టియర్‌లో జనరల్ విభాగం విద్యార్థులు మొత్తం 1,879 మంది పరీక్ష రాయగా వీరిలో 1,164 మంది 61.95 శాతంతో ఉత్తీర్ణత సాధించారని డీఐఈవో కే ఆంజనేయరాజు త